అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 224 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ బుధవారం 11 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# పట్టణాలకు తరలుతున్నారు..

# తెలంగాణలో ఊర్లు ఖాళీ!

**అక్షరవిజేత హైదరాబాద్ :** పల్లెటూరు అంటేనే పచ్చని చెట్లు.. పచ్చని పొలాలు కనిపిస్తుంటాయి. వాటికితోడు పిల్ల, పెద్ద కాలువలు, కాలువ గట్లు కనిస్తాయి. పలురకాల తోటలు, చల్లటి పైరగాలి, పెద్ద పెద్ద పెంకుటిళ్లు ఇలా బాపుగారి బొమ్మలా గ్రామాలు పలకరిస్తుంటాయి. పల్లెలు అంటేనే సహజత్వానికి దగ్గరగా ఉంటాయి. మనుషుల మధ్య బంధాలూ అలానే ఉంటాయి. సాయం చేయడంలోనూ ఒకరకంటే ఒకరు ముందుకు వస్తుంటారనేది చెప్పుకుంటుంటం. బంగారం పండించే రైతులకూ పల్లెలే అడ్డా. అలాంటి పల్లెటూరిలో ఉపాధి దొరికే మార్గం లేక ప్రజలు పట్నం బాటపడుతున్నారు. పట్నం వస్తే ఏదో ఒకటి చేసుకొని బతకవచ్చని పట్టణాలకు చేరుకుంటున్నారు. దీంతో గ్రామాల్లో జనాభా రోజురోజుకూ తగ్గుతోంది. తాజాగా.. కేంద్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించిన వివరాలను ఒకసారి పరిశీలిస్తే.. మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. పల్లెల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. గ్రామాల్లోని ప్రజలు కొందరు ఉపాధి నిమిత్తం పట్టణాల బాట పడుతుండగా.. మరికొందరు తమ పిల్లల చదువుల కోసం అంటూ వసల వెళ్తున్నారు. ఆ సంఖ్య ఒకప్పుడు వందల్లో ఉంటే ఇప్పుడు లక్షలకు చేరుకుంది. గ్రామాల్లో ఉండలేక.. వీడుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర వైద్యారోగ్య శాఖ 'హెల్త్ డైనమిక్స్ ఆఫ్ ఇండియా 2022-23'ని వెల్లడించింది.

ఈ నివేదిక ప్రకారం.. 2011 నుంచి 23 మధ్య తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ జనాభా -7.84శాతం తగ్గింది. పట్టణ జనాభా 34.05 శాతం పెరిగిందని వెల్లడించింది. జూలై 1, 2023 నాటికి రాష్ట్ర జనాభా 3,81,35,000కి చేరిందని పేర్కొంది. జనసాంద్రత అంశంలోనూ చదరపు కిలోమీటర్ పరిధిలో దేశంలో ఢిల్లీ 14,491తో టాప్‌లో ఉండగా.. తెలంగాణ 386తో 18వ స్థానంలో ఉందని వివరించింది. అదే పట్టణాలకు వచ్చే సరికి 4,885, గ్రామాలలో 210 ఉందని పేర్కొంది.



## మంచి నీళ్లను కూడా వదలట్లేదు..

## ఆ పథకాన్ని రద్దు చేసిన కాంగ్రెస్ సర్కార్ : కేటీఆర్



**అక్షరవిజేత హైదరాబాద్ :** కాంగ్రెస్ రాజ్యంలో ప్రతి పేదోడి బతుకు ఆగమాగం అయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలను రద్దు చేసిన రేవంత్ సర్కార్.. చివరకు తాగే మంచి నీళ్ల పథకానికి కూడా తూట్లు పొడిచిందని కేటీఆర్ మండిపడ్డారు.

మంచి నీళ్లను కూడా వదలని జూటా కాంగ్రెస్ ప్రభుత్వం ఇది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు గాలికి వదిలి-బీఆర్ఎస్ పథకాలపై ప్రతాపం చూపుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి బతుకు ఆగమాగం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రకటించిన గృహ జ్యోతి పథకానికి తూట్లు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం.. బీఆర్ఎస్ అమలు చేసిన 20 వేల లీటర్ల ఉచిత మంచి నీరు పథకంపై కుట్రలు చేయడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. ఒక వైపు రుణమాఫీ కాలేదు, డబ్బులు కట్టండి అని రైతులకు నోటీసులు, మరో వైపు నిరుపేదల ఇండ్లకు హైడ్రా నోటీసులు, ఇప్పుడు నల్లా బిల్లు అంటూ డోర్లకు బిల్లులు అతికిస్తున్న ఘటనలు తెలంగాణలో చోటు చేసుకుంటున్నాయని కేటీఆర్ తెలిపారు.

## కోఠి మహిళా యూనివర్సిటీకి

## చాకలి ఐలమ్మ పేరు

- సీఎం రేవంత్ రెడ్డి




**అక్షరవిజేత హైదరాబాద్ :** కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని నిర్ణయించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొని ఆమెకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు.

చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. ఐలమ్మ కుటుంబ సభ్యులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండాలని మా ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణలో ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తాం. భూస్వాముల చేతుల్లో ఉన్న వేలాది ఎకరాలను పేదలకు చేరాలని ఐలమ్మ పోరాటం చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

## దాశరథి అవార్డు గ్రహీత

## నటేశ్వర శర్మ కన్నుమూత



**అక్షరవిజేత హైదరాబాద్ :** సంస్కృతాంధ్ర విద్వతవి, అష్టావధాని, దాశరథి అవార్డు గ్రహీత డాక్టర్ అయాచితం నటేశ్వర శర్మ (68) కన్ను మూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయన తెలుగు, సంస్కృతంలో 60కి పైగా గ్రంథాలను రచించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కవిగా తన గొంతు విప్పారు.

కామారెడ్డి జిల్లా రామారెడ్డి గ్రామంలో జన్మించిన నటేశ్వర శర్మ పద్య, గేయ, వచన ప్రక్రియల్లో కవిత్వం రాశారు. 50కి పైగా కావ్యాలు ప్రచురించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రాచ్య విద్యా పరిషత్ కళాశాల ప్రధానాచార్యులగా పని చేసి ఉద్యోగ విరమణ పొందారు. 2011 నుంచి 2013 వరకు ఉస్మానియా యూనివర్సిటీలో ప్రాచ్య భాషా విభాగానికి డీన్‌గా పని చేశారు. ఆదిశంకరాచార్యులు రచించిన సౌందర్యలహరిపై పరిశోధనకు గానూ 1994లో ఓయూ నుంచి డాక్టరేట్ పట్టా, స్వర్ణ కంకణం పొందారు. ఆముక్తమాల్యదపై ఆయన రాసిన విమర్శన గ్రంథాన్ని తెలుగు యూనివర్సిటీలో పరిశోధనలకు ప్రామాణికంగా తీసుకుంటున్నారు. సంస్కృతాంధ్ర భాషల్లో శర్మ నూటికిపైగా అష్టావధానాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ప్రతిష్టాత్మక దాశరథి పురసారంతో సత్కరించింది.

నటేశ్వర శర్మకు భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. గత సంవత్సరం జూన్ 2న రాష్ట్ర అవతరణ ఉత్సవాల సందర్భంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రసంగంలో నటేశ్వర శర్మ పద్య పాదాన్ని ఉటంకించారు. అయాచితం మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని పలువురు కవులు, ఆయా రంగాలకు చెందిన ప్రముఖులు పేర్కొన్నారు. నటేశ్వర శర్మ మృతికి ఘన నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అపోలో ఫార్మసీ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**–జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** అపోలో పార్మసి ప్రైవేటు కంపెనీలు నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు.జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు సెప్టెంబర్ 12 గురువారం ఉదయము 10:30 గంటలకు “ జాబ్ మేళా “ ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అపోలో పార్మసి ప్రైవేటు కంపెనీలో సుమారు 100 (ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్,ఫార్మసీ అసిస్టెంట్,రిటైల్ ట్రైనీ అసోసియేట్ ) పోస్టులు ఉన్నాయని వీటికి అబ్బాయిలు మాత్రమే అర్హులని ఆయన తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి డ్ ఫార్మ్, బి ఫార్మ్, ఎం ఫార్మ్ (విత్ పీసీఐ,వితౌట్ పీసీఐ) ఎస్ఎస్సి , ఇంటర్మీడియట్ , డిగ్రీ తరగతి విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు వికారాబాద్ హైదరాబాదులోని ప్రఖ్యాత ప్రైవేటు పరిశ్రమల యజమాన్యము తమ పరిశ్రమలకు అవసరమగు సిబ్బందిని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక చేసుకుంటారని ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# వరుస సమస్యలపై స్పందిస్తున్న మున్సిపల్ కమిషనర్



**అక్షర విజేత సిద్దిపేట** **మొన్న ఫేస్ బుక్ నేడు వాట్సాప్.** మొదటగా వీధి కుక్కల జనన నియంత్రణ కేంద్రం నిర్వహణ పరిశీలించారు. పట్టణంలో ఇప్పటివరకు ఎన్ని వీధి కుక్కలను పట్టుకున్నారు, ఎన్నింటికి జనన నియంత్రణ చేశారు , జనన నియంత్రణ చేసిన అనంతరం విశ్రాంతి గదులలో ఎన్ని కుక్కలు ఉన్నాయని అడిగి తెలుసుకొని పరిశీలించారు. సమయానికి వీధి కుక్కలను విశ్రాంతి కొరకు ఏర్పాటు చేసిన గదులను శుభ్రం చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రజలు వీధి కుక్కల బెడద గురించి ఎప్పుడు ఫిర్యాదు చేసిన అందుబాటులో ఉంటు స్పందించాలన్నారు.6 వ వార్డులోని సేంద్రియ ఎరువు తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. వార్డులో ఇళ్ళ నుండి వెలువడుతున్న తడి చెత్త ఎంత వస్తుంది, తడి చెత్త ద్వారా ఎంత సేంద్రియ ఎరువు తయారీ అవుతుంది తయారైన సేంద్రియ ఎరువు నిల్వ ఉంచకుండా విక్రయిస్తున్నారా లేదా అని రిజిష్టర్ తనిఖీ చేశారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న సందర్భంలో డాక్టర్ పద్మ వాట్సాప్ ద్వారా కమిషనర్ కి వారి నివాసం హరీష్ రావు నగర్ అని తమ ఇంటి వద్దకు చెత్త వాహనం రాకపోవటం తో చెత్తను ఇంట్లోనే నిల్వ ఉండిపోయిందని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వార్డు పర్యటనకు వెళు న్న కమిషనర్ వాట్సాప్ ద్వారా వచ్చిన సమస్య ఉన్నటువంటి హరీష్ రావు నగర్ కి వెంటనే వెళ్లి డాక్టర్ పద్మ ఇంటికి వెళ్ళి సమస్యను తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పారిశుద్ధ్య సిబ్బందిని పిలిచి వెంటనే చెత్తను తీసుకెళ్లాలని ప్రతి రోజూ తప్పనిసరిగా ఇక్కడి వరకు చెత్త వాహనం రావాలని చెత్త సేకరణ జరగాలని ఆదేశించారు. ఇంటి పన్ను మరియు నీటి పన్ను వసూలుకు సైతం ఎవరు రావడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే రెవెన్యూ సిబ్బందిని పిలిచి పన్ను చెల్లింపు చేయటం జరిగింది. సమస్య తెలిపితే కింది స్థాయి సిబ్బందిని పంపుతారనుకున్నము కానీ నేరుగా కమిషనర్ వస్తారని ఊహించలేదని డాక్టర్ పద్మ హర్షం వ్యక్తం చేశారు.

అనంతరం16 వార్డులో కమిషనర్ పర్యటించారు. వార్డులో పలు సమస్యలను కమిషనర్ దృష్టికి కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ తీసుకువచ్చారు. శ్రీ రేణుకా నగర్ వీధి నంబర్ 4 లో వర్షపు నీరు నిలిచి నివాసితులకు దుర్వాసన వస్తుందని కమిషనర్ కి తెలపడంతో వెంటనే నీటిలో దోమ లార్వా వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయించడం జరిగింది. కాలనీలోకి వెళ్ళుటకు వీలుండెలా మొరం వేపించాలని ఏ ఈ ని ఆదేశించారు.

ఇందిరమ్మ కాలనీలో మురికి కాలువలో చెత్త వలన వర్షపు నీరు నిలిచిపోవడం గమనించిన కమిషనర్ వెంటనే చెత్త తొలగించి నీరు వెళ్ళేలా చూడాలని పారిశుద్ధ్య సిబ్బందినీ ఆదేశించారు. వార్డులో పలు ప్రాంతాల్లో నూతన సి సి రోడ్లు,కొన్ని ప్రాంతాల్లో మొరం వేయించాలని కౌన్సిలర్ మల్లికార్జున్ కమిషనర్ కి దృష్టికి తీసుకువచ్చారు. ఎల్లమ్మ దేవాలయం వద్ద చౌరస్తా రోడ్డు వద్ద ఉన్న గుంతలను గమనించి డ్రోజర్ ద్వారా మట్టిని తొలగించి ఆ ప్రాంతంలో డస్ట్ వేయించాలని ఏఈ అన్వేష్ రెడ్డి ని ఆదేశించారు. రేణుక నగర్ రోడ్ నంబర్ 2 వద్ద మురికి కాలువ పైన కల్వర్టు నిర్మించాలని ఆదేశించారు.కమిషనర్ వెంట కౌన్సిలర్ బర్ల మలికార్జున్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదిద్దాం



**అక్షర విజేత సిద్దిపేట** స్టీల్ బ్యాంక్ లను సద్వినియోగం చేసుకోండి. కమిషనర్ అశ్రిత్ కుమార్ పురపాలక సంఘంకార్యాలయంలో హెూటల్ మరియు ఫంక్షన్ హాల్ యజమానులతో నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.

సిద్దిపేట పట్టణం ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుదామని కమిషనర్ హెూటల్ మరియు ఫంక్షన్ హాల్ యజమానులతో/నిర్వాహకులకు సూచించారు. పట్టణంలో ప్లాస్టిక్ ప్లేట్స్,గ్లాస్ ల వాడకం లేకుండా హెూటల్ లలో టిఫిన్స్ వాడకానికి స్టీల్ ప్లేట్స్,గ్లాస్ లను వాడాలని వేడి వేడి ఆహార పదార్థాలను వడ్డించినప్పుడు ప్లేట్ లోకి ప్లాస్టిక్ ఆహార పదార్థాలలో కరిగిపోయి క్యాన్సర్ వంటి మహమ్మారి బారిన పడే అవకాశం ఉందని కావున ప్లాస్టిక్ ని నిషేదిద్దామన్నరు.

ఫంక్షన్ హాల్ లో జరిగే ప్రతి శుభకార్యానికి ప్లాస్టిక్ కి నిషేధిస్తూ అవసరమైతే పట్టణంలో ప్రతి వార్డులో స్టీల్ బ్యాంక్ లు అందుబాటులో ఉన్నాయని శుభకార్యాల కోసం ఫంక్షన్ హాల్ వారికి ముందస్తుగా బుకింగ్ జరుగుతుంది కాబట్టి ప్లాస్టిక్ నిషేధిస్తూ స్టీల్ బ్యాంక్ ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.ప్లాస్టిక్ ప్లేట్స్ , గ్లాస్ ల వలన పర్యావరణం పాడవుతుంది కానీ స్టీల్ ప్లేట్ మరియు గ్లాస్ లను శుభ్రంగా కడిగి వాడుకోవచ్చున్నారు.

పట్టణ ప్రజలు సైతం ప్లాస్టిక్ వాడకం నిషేధిస్తూ మార్కెట్ కి గాని ,మాంసం,కూరగాయలకు వెళ్లినప్పుడు తమ వెంట బట్ట సంచులను గాని టిఫిన్ బాక్స్ లను గానీ తమ వెంట తీసుకువెళ్లాలన్నారు.సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లు,హెూటల్ మరియు ఫంక్షన్ హాల్ ల యజమానులు/నిర్వాహకులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం

**బీసీ సంక్షేమ సంఘం. అధ్యక్షుడు సకినాల శంకర్**




**అక్షర విజేత మందమర్రి** పట్టణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మందమర్రి పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సకినాలశంకర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె చేసిన త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం ఆమె చేసిన త్యాగాలను ఆమె చేసిన పోరాటాలను ఆమె ఆశయాలను కొనసాగించాలని ఆయన అన్నారు రాబోయే రోజుల్లో ఆమె జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాలలో చేర్చి ఆమె చేసిన పోరాటాలను నేటి యువతకు తెలియజేయాలని అన్నారు .అంతే కాకుండా మందమర్రి మార్కెట్ ఎస్ బి ఐ బ్యాంక్ పక్కనగల ఖాళీ స్థలంలో చాకలి ఐలమ్మ జ్యోతిరావు పూలే పార్కర్దంగా స్టడీ సర్కిల్ ఏర్పాటు కొరకు బీసీ సంక్షేమ సంఘం అలాగే రాజకీయ నాయకులు కుల సంఘాలు పట్టణ ప్రజలు అందరూ దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చాకలి ఐలమ్మ 100వ జయంతి వరకు స్టడీ సర్కిల్ పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యాపల్ ప్రాంతంలో బస్టాండ్ లేక ఇబ్బంది పడుతున్న యాపాల్ ప్రాంతవాసులు



**అక్షర విజేత మందమర్రి** ఈరోజు మందమర్రి పట్టణంలో నేషనల్ హైవే. ఫోర్ వే రావడం వల్ల యాపల్ ఇట్టి ప్రాంతంలో ఉన్న బస్టాప్ తీసివేయడం జరిగింది యాపాల్ పరిసర ప్రాంతాల ప్రజలు బస్ స్టాప్ లేక ఎన్నో. ఇబ్బందులు పడుతున్నారు .వర్షానికి ఎండకి ప్రయాణికులు .స్కూల్ పిల్లలు బస్టాప్ లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు నేషనల్ హైవే. వాళ్లకి పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఇట్టి సమస్యని పట్టించుకోని బస్ స్టాప్ నిర్మించాలని యాపల్ పరిసర ప్రాంతాల ప్రజలు కోరుకుంటున్నారు

ఈ కార్యక్రమంలో యాపల్ ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది సీనియర్ నాయకులు ఎండి అబ్బాస్ నోముల శ్రీధర్ జి గోవర్ధన్ ఓ నర్సింగ్ ఎండి మజార్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట లో నీ వీర వనిత చాకలి ఐలమ్మ 39 వర్ధంతి కార్యక్రమంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గుడికందుల సాగర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ.నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి.భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం మన అందరి పైన ఉందని అన్నారు.మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అదేవిధంగా మహనీయుల ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో గుడికందుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ గ్యాస్ సబ్సిడీ పత్రాల పంపిణీ



**అక్షరవిజేత,మామడ :** మామడ మండల కేంద్రంలోని రేషన్ షాపులో ప్రభుత్వం నుండి వచ్చిన ఎల్పిజి సబ్సిడీ పత్రాలను లబ్ధిదారులకు ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా నాయకులు మౌలానా, గ్రామ కార్యదర్శి మహేందర్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు





**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో మాడ శ్రీనివాస్, తండ్రి రాజేశం సిద్దిపేట పట్టణం, మహేంద్ర బొలెరో వాహనం నెంబర్ టీఎస్36టి-0401. కోదండమ్ శంకర్ తండ్రి పరుశురాం నివాసం నిజాంపేట్, ఆటో నెంబర్ ఏపీ15 టిబి-8774.తూర్పటి అశోక్ తండ్రి జనార్ధన్, నివాసం హనుమాన్ నగర్ సిద్దిపేట పట్టణం, ఆటో నెంబర్ ఏపీ 3టీ-9625.వానరాశి సంజీవ్ తండ్రి తిరుపతి, నివాసం హనుమాన్ నగర్ సిద్దిపేట పట్టణం. ఆటో నెంబర్ ఏపీ23 ఎక్స్-1643.పై నలుగురు నిందితులు చుట్టుపక్కల గ్రామాలలో వారి యొక్క ఆటోలలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తూ సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ ఒక రైసు దుకాణంలో అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు సిద్దిపేట టూ టౌన్ పోలీసులు వెళ్లి కలిసి పట్టుకుని అక్రమ రవాణా చేస్తున్న 55 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని, బియ్యం అమ్మిన డబ్బులు 15,980,స్వాధీనం చేసుకున్నారు.

సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 871266 7447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు



**అక్షర విజేత సిద్దిపేట** మంగళవారం రోజు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో షీ టీమ్ కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థినిలకు ఎవరైనా అవహేళన చేసిన ఇబ్బందులకు గురిచేసిన ఒక చిట్టి రాసి అందులో వేయాలని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ సూచించారు. చిట్టి రాసిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. బాక్స్ కు సంబంధించిన లాక్ అండ్ కి షీటీమ్ బృందం వద్ద ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ఇబ్బందులకు గురి అయ్యే మహిళలు విద్యార్థినిలు బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సునీత మరియు అధ్యాపకులు కృష్ణయ్య, రజని, హరిబాబు, సిద్దిపేట షీటీమ్ బృందం తదితరులు పాల్గొన్నారు

# షీటీమ్, భరోసా సెంటర్,సిబ్బందికి అవగాహన కార్యక్రమాలపై సమీక్ష సమావేశం





**అక్షర విజేత సిద్దిపేట** పిల్లల, మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి. హాట్స్పాట్స్ వద్ద కంప్లైంట్ బాక్సు ఏర్పాటు చేయాలి. హాట్స్పాట్స్ పై నిఘా మరింత పెంచాలి. వినాయక మండపాలపై ఉదయం సాయంత్రం ప్రత్యేక నిఘా నిఘా పెట్టి ఇవిటిజింగ్ జరగకుండా చూడాలి. మహిళలను పిల్లలను కావాలని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ షీటీమ్, భరోసా, సిబ్బంది అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు.షీటీమ్ ఎస్ఓపి ప్రకారం విధులు నిర్వహించాలి, మహిళలకు, ఆడపిల్లలకు షీ టీం రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలి.

స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలి. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలి.వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు.

అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అందాకారం లోకి నెట్టేస్తాయి.

షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

హాట్స్పాట్ పరిసర ప్రాంతాలలో షీటీమ్ కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా ఇన్స్పెక్టర్ దుర్గా కు సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు.

భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాట్స్పాట్ వద్ద విసిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం




**అక్షర విజేత సిద్దిపేట** ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, మరియు పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారు, ఎవరెవరితో తిరుగుతున్నారు, వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని తెలిపారు

యువతి యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ పార్క్ పరిసర ప్రాంతాల ప్రజలు వ్యాపారస్తులు, పోలీస్ కళాబృందం సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభయ యాప్ గురించి ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



**అక్షర విజేత సిద్దిపేట :** ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆటోలో ప్రయాణించే మహిళల రక్షణ గురించి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అభయ యాప్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. సిద్దిపేట పట్టణంలో ఉన్న ఆటో డ్రైవర్లకు మరియు పరిసర ప్రాంతాలలో ఉన్న ఆటో డ్రైవర్లకు అభయ యాప్ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మంగళవారం రోజు సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు అభయ యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సిద్దిపేట పట్టణం మరియు పరిసర ప్రాంతాల ఆటో డ్రైవర్ల అందరికీ త్వరలో అభయ యాప్ ఉన్న స్టిక్కర్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఎవరైనా ఒంటరిగా ప్రయాణం చేసేటప్పుడు ఆటో డ్రైవర్ పై ఎలాంటి అనుమానం ఉన్న అభయ యాప్ స్కానర్ ను స్కాన్ చేయగానే జిపిఎస్ సిస్టం ద్వారా పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందుతుంది దాని ద్వారా సంబంధిత పెట్రోకార్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి ఆపదలో ఉన్నవారిని కాపాడడం జరుగుతుంది. ఈ యాప్ యొక్క ముఖ్య ఉద్దేశం ఆటోలో ప్రయాణించే మహిళల రక్షణ గురించి తయారు చేయడం జరిగింది. ఆటో డ్రైవర్లు కూడా క్రమశిక్షణతో మెదులుకోవాలని సూచించారు. మరియు రాంగ్ రూట్ లో ఆటోలు నడపవద్దని తెలిపారు. ముఖ్యంగా ఓల్డ్ బస్టాండ్ చౌరస్తాలో అడ్డదిడ్డంగా పార్కు చేసిన ఆటో డ్రైవర్ల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు అందరు కలిసి పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసుకొని ఇతర వాహనదారులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆటోలు నడుపుకోవాలని సూచించారు. తప్పకుండా తన వాహనానికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మరియు ఆటోలో పెద్దపెద్ద బాక్సులు పెట్టుకొని పాటలు పెట్టుకుంటూ ఇతరులకు ఇబ్బంది కలిగించ వద్దని సూచించారు. క్రమశిక్షణ గల డ్రైవర్ గా ప్రయాణికులతో మర్యాదగా మాట్లాడి గమ్యస్థానాలకు చేర్చడం ముఖ్యమని తెలిపారు. ఎవరైనా ఆటో డ్రైవర్లు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లయితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్య తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐలు ఉమేష్, రఘు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ



**అక్షర విజేత రాజోలి:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలోని మంగళవారం రోజు అంబేద్కర్ విగ్రహం ముందు కెవిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి జరిగింది.ముందుగా నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలదండ వేసి పూలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం భూస్వామ వ్యక్తుల వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం అల్లుపెరుగని పోరాటం చేసినటువంటి తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.చాకలి ఐలమ్మ తన చంటి పిల్లను కొంగుకి వీపున చుట్టుకొని రోకలిబండతో పోరాటం చేసిన వీరవనితని నాయకులు అన్నారు.కష్టపడే వారిదే భూమి అని పేదల నుంచి బలవంతంగా లాక్కున్న భూములనుంచి పోరాటం చేసి కాపాడగలిగిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిప్పన్న,మాజీ ఉపసర్పంచ్ గోపాల్, ఉద్యమాల నాయకుడు తుమ్మలపల్లె గోపాల్ రెడ్డి,కెవిపిఎస్ మండల కార్యదర్శి విజయ్ కుమార్,శీలన్న,షెడ్రేక్,రజక సంఘం నాయకులు మద్దిలేటి రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి



**అక్షర విజేత సిద్దిపేట** మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతులు అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ
భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని, వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళులు అని తెలిపారు.

ఈ సమావేశం లో కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, బిసి వెల్ఫేర్ సూపరింటెండెంట్ నర్సింలు మరియు సిబ్బంది, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జనం రోజు డీజేలకు అనుమతి లేదు రూరల్ సీఐ శీను



**అక్షర విజేత నంగునూర్ :-** రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న డీజేల షాపుల యజమానులతో రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం డిజిలకు పర్మిషన్ లేదని, గణేష్ మండపాల వద్ద డీజేలు పెట్టవద్దని సూచించారు. మరియు వినాయక నిమజ్జనం కార్యక్రమంలో డిజేలు పెట్టవద్దని తెలిపారు. చాలామంది వృద్ధులు వయస్సు పైబడిన వారు డీజే శబ్దాలతో గుండెనొప్పి వచ్చే అవకాశం ఉన్నందున మరియు శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉన్నందునడీజేలు ఉపయోగించవద్దన్నారు. దాని స్థానంలో సాధారణ శబ్దంవచ్చే రెండుబాక్సులనుఉపయోగించాలని సూచించారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి షాపు యజమానులు సహకరించాలని తెలిపారు.ఎవరైనా డీజేలు పెడితే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# చాకలి ఐలమ్మ కు ఘన నివాళులు

**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి బి ఎఫ్ టి యు, ఎం హెచ్ పి ఎస్ ,బి డి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పోరాట సమాఖ్య జిల్లా కన్వీనర్ షేక్ దస్తగిర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిననిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ.నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి.భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం మన అందరి పైన ఉందని అన్నారు.

మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అదేవిధంగా మహనీయుల ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. నివాళులు అర్పించిన తదనంతరం బీసీ కుల జనగణన చేయాలని హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బిసి రాష్ట్ర సదస్సుకు బయలుదేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఎఫ్ టి యు సిద్దిపేట జిల్లా కన్వీనర్ శివరాత్రి శ్రీనివాస్, బీ డీ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్, బీ డీ ఎస్ ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష



,కార్యదర్శులు సాడిమల డేవిడ్, దబ్బేట మురళీకృష్ణ, ఎంహెచ్పిఎస్ నాయకులు గఫర్ ,గౌస్, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడే వాళ్లే ఐలమ్మ వారసులు

### -కొత్తపల్లి శివకుమార్ సిపిఐ (ఎం.ఎల్ )మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట కొత్త స్టాండ్ వద్ద మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఫోటోకు పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బందూకు చేతబట్టి బందగితో కలిసి నడిచి సాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం చేశారని అన్నారు తన భూమిని కాపాడుకోవడం కోసం ఎర్రజెండా చేతబట్టి విసునూరు దొరను ఎదిరించి కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ ఆయుధ పోరాటం చేసిన వీరనారి సాకలి ఐలమ్మని అన్నారు అలాంటి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో నేడు ఎర్ర జెండా బట్టి ఎవరైతే ప్రజల కోసం ప్రజా సమస్యలపై పోరాడుతారో వారి నిజమైన వారసులని అన్నారు , ఐలమ్మ పోరాటం త్యాగం వీరత్వం ప్రపంచ చరిత్రలోనే ఒక గొప్ప చరిత్రని సృష్టించిందని అలాంటి వీరనారిని ఒక కులం కోసం మతం కోసం వ్యక్తిగత స్వార్థాల కోసం వాడుకోవడం సరైనది కాదని ఐలమ్మ అంటే పోరాటం అని తాను కుల మతాలు లేని సమాజం కోరుకున్న విప్లవ వీరనారని కమ్యూనిస్టు యోధురాలని అన్నారు , ఆమె వారసులమని చెప్పుకునే వాళ్ళు తమ ఐలమ్మ పోరాట స్ఫూర్తిని వారసత్వంగా మలుచుకొని ప్రజల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగన్న గొడ్డలి నరసన్న పి ఓ డబ్ల్యు సహాయ కార్యదర్శి సూరం రేణుక ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు ఎస్కే సయ్యద్, మోహన్, బాలస్వామి పిడిఎస్యు నాయకులు ప్రవీణ్, పద్మ గుండ గాని రేణుక పద్మ పిఓడపల్లి జిల్లా నాయకులు సంతోషిమాత తదితరులు పాల్గొన్నారు

# టీపీసీసీ ప్రెసిడెంట్ గా బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్

### -ఆత్మీయ మిత్రుడికి అభినందనలు తెలిపిన పోలినేని లింగారావు

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** టీపీసీసీ ప్రెసిడెంట్ గా బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ఇటీవల నియమితులయ్యారు. కాగా తన ఆత్మీయ మిత్రుడికి పిఎసిఎస్ మొగుళ్ళపల్లి మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు మంగళవారం హైద్రాబాదులోని మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి..శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలినేని లింగారావు ఆత్మీయ మిత్రుడితో తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో లింగారావు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో పనిచేస్తుండగా..బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ సలహాతో 1987లో కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఎన్ ఎస్ యు ఐ లో చేరగా..నిజామాబాద్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ గా బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ నియమితులు కాగా..పోలినేని లింగారావు ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీగా పనిచేశారు. ఈ సందర్భంగా పోలినేని లింగారావు మాట్లాడారు. నిబద్ధతతో..పార్టీ పట్ల విధేయతతో..క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా..పార్టీ పటిష్టత కోసం



నిరంతరం కృషి చేసినందుకు ఆయనకు టీపీసీసీ ప్రెసిడెంట్ గా అధిష్టానం బాధ్యతలను అప్పగించినందుకు పోలినేని లింగారావు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ నియామకంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ భావితరాలకు స్ఫూర్తి.. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ భావితరాలకు స్ఫూర్తిని నింపారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం భూపాలపల్లి కలెక్టరేట్లోని ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శనీయురాలని కొనియాడారు. వారు ఆనాడు చేసిన ఉద్యమమే



తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందని, ఆ తర్వాత మళ్లీ దశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ ఆనాటి దేశ్ ముఖ్ లు, ప్రజా కార్ల గుండెల్లో దడపుట్టించాయని అన్నారు. ఒకవైపు సాయిధ పోరాటం చేస్తూనే, మరోవైపు ఉద్యమకారులకు అమలు అన్నం పెట్టిన మహనీయురాలు అని అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# మహిళలు చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

## –బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మంగళవారం హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ వద్ద బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ నిజాం సర్కారు అండతో రెచ్చిపోయిన భూస్వాములను, దొరల దేశ్ ముఖ్ లను, రజాకార్లను, పటేల్, పట్వారీల పెత్తనాన్ని, దౌర్జన్యాలను, అరాచకాలను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు.
కాల్మొక్త బాంచన్ దొర అన్న చెతులే బందూకూలు చేత బట్టి, భూస్వాముల, దొరల, దేశ్ ముఖ్ ల రజాకార్ల, పటేల్ పట్వారీల గుండెల్లో రైలు పరుగెత్తించిన ధీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి, మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత, వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఇప్పటి మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ మహిళ సంఘం అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బీసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మజాదేవి, వనజ, బీసీ విద్యార్థి సంఘం కేయు ఇంచార్జి అరేగంటి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు హరిప్రసాద్, డా.ఒడితల రాము, దాడి రమేష్ యాదవ్, పెరుమాండ్ల అనిల్, పంజాల మధు, గంధసిరి శ్రీనివాస్, విక్రమ్, కొడారి అనిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను కలిసిన కరీంపూర్ మాజీ ఎంపిటిసి బందెయ్య



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** బిజెపి పార్టీ మెదక్ ఎంపీ రఘునందన్ రావును మంగళవారం కోటిపల్లి మండల పరిధిలోని కరీంపూర్ మాజీ ఎంపీటీసీ బందయ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. కోటిపల్లి మండల అభివృద్ధి కోసం కృషి చేయాలని మాజీ ఎంపీటీసీ బద్దయ్య కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ బిజెపి పార్టీ ఇన్చార్జి వడ్ల నందు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆర్థిక సాయం చేసిన బి.ఆర్.ఎస్ మాజీ సర్పంచ్ పింగళి శిరీష రామిరెడ్డి

**అక్షరవిజేత, మధిర** మధిర మండలం తొండల గోపవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ పింగళి శిరీష రామిరెడ్డి వరద బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శిరీష రామిరెడ్డి మాట్లాడుతూ పది రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు తో బాధ పడుతు రెక్క ఆడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలకు, నిత్యావసర సరుకుల నిమిత్తం 500 రూపాయలు ఆర్థిక సాయం అందించి నేను ఉన్నా అంటూ పేద కుటుంబాలకు వరద బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. భారీ వర్షాలకు ఎవరు బయటి కి ఎటు వెళ్లొద్దు అంటూ సూచనలు చేసి తన సొంత డబ్బులు, ఆర్థిక సాయం గా అందించిన బి ఆర్ ఎస్ మాజీ సర్పంచ్ పింగళి శిరీష రామిరెడ్డి. మాజీ సర్పంచ్ చేసిన ఆర్థిక సహాయానికి వరద బాధితులు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రెసిడెంట్ చేబ్రోలు యాలద్రి వార్డ్ మెంబర్ కాశీబోయిన మాధవరావు, మచ్చ గోపి, శిరం శ్రీను,చిప్పగిరి ప్రసాద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బానోత్ కుమార్ కుటుంబానికి నేనున్నానని భరోసా కల్పించిన సంఘ సేవకులు!

## –తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని వెంకయ్య తాండకు చెందిన బానోత్ కుమార్ అకస్మాత్తుగా మృతి చెందారు .ఆ విషయాన్ని తాండవాసుల ప్రముఖ సంఘ సేవకులు , తాజా మాజీ జెడ్పిటిసి, పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే వారి కోరిక మేరకు ఆ కుటుంబాని పరామర్శించారు ఆ కుటుంబానికి నేను అండగా ఉంటానని అన్నారు. అనంతరం తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేషగుప్తా సొంత నిధుల నుండి , 5000 వేల రూపాయలు మరియు నెలకు సరిపడే నిత్యవసర సరుకులు, అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్, ఆంజనేయులు, విఠల్ కోళ్ల రాజు, కిస్టు, తాండవాసులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

# నేటి మహిళలకు స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ జీవితం



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** తాండూర్ మండలం ఐబి కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం, వివిధ పార్టీల నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం డివిజన్ గౌరవాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ ఐలమ్మ సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి. ఓ సామాన్య స్త్రీ దొరలకు ఎదురు తిరిగి. తనపై దాడి చేస్తే ప్రతిఘటించి, ఎందరో మహిళలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. తనపై తప్పుడు కేసులు బనాయించిన దొరలకు సవాల్ చేసి కోర్టులో కేసు గెలిచి చరిత్ర సృష్టించిందని తెలిపారు.
అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా, దొర అని ఉత్పత్తి కులాల చేత పిలిపించుకునే సంస్కృతికి చరమగీతం పాడిన వారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. పాలకుర్తి దొర ఇంటిపై దాడి చేసి ధాన్యాన్ని ప్రజలకు పంచడంలో కీలకపాత్ర వహించారు. భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన పోరులో ఐలమ్మ మమేకమైంది. పోరు దారిలో అయిన వాళ్లను పోగొట్టుకొని అందరికీ అయినదానిలా నిలిచింది. దొరల ఆధిపత్యాన్ని సవాలు చేసి వారి ఆధిపత్యాన్ని నేలమట్టం చేయడంలో ప్రధాన భూమిక వహించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి సాంబయ్య, వేమలకుర్తి భరత్, మల్లేష్, తాండూరి నరేష్ ,వెంకటేష్, చంద్రగిరి విగ్నేష్, రాజు, ఓరగంటి సాగర్, అరవింద్, సిరికొండ రాకేష్, వంశి, ముడిపల్లి రమేష్, పాగిడి చిరంజీవి, మామిడాల రాజేశం ,కాంగ్రెస్ నాయకులు ,భీమ లింగయ్య పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ డి ఏ లను విడుదల చేసి, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి!!





**అక్షర విజేత, శివంపేట.** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టి పి టి ఎఫ్ సభ్యత్వ నమోదు లో భాగంగా ఈ రోజు శివం పేట మండలంలోని పలు పాఠశాలలను సందర్శిస్తూ, సమస్యలను సేకరించారు. అనంతరం జిల్లా కార్యదర్శులు ఎస్,సాయిబాబా ఎస్ ఆర్, సురేష్ రెడ్డి , కె,సుదర్శన్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేస్తూ, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు, తరగతికి ఒక ఉపాధ్యాయు డిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్ .హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేసి, డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యా యులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ మరియు యూఆర్ఎస్ ఉపాధ్యాయులు మరియు సిబ్బందికి కనీస మూలవేతనం చెల్లించాలని, మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని , సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్స్ ను వర్తింపచేయాలని మరియు,317 జీవో ద్వారా మ్యూచ్ వల్ బదిలీ చేయబడిన ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు మరియు పెండింగ్ లో ఉన్న 13 జిల్లాల స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు ఎస్,నారాయణ్ గౌడ్ వరగంటీ సంతోష్ కుమార్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**అక్షర విజేత మరిపెడ:-** గుండెపుడి గ్రామంలో చకాలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణా వ్యవసాయ కార్మికా సంఘా జిల్లా కమిటీ సభ్యుడు మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి గుండగని మధుసూదన్ మాట్లాడుతూ నైజాం సర్కారు అండతో రెచ్చిపోయిన భూస్వాముల,దొరల దేశ్ ముఖ్ ల ,రాజకర్ల, పటేల్, పట్వారీల, పెత్తనాన్ని, దౌర్జన్యాలను, అరాచకాలను ఎదిరించి. కాల్మోక్త బాంచన్ దొర అన్న చెతులే బందూకూలు చెతా బట్టి భూస్వాముల, దొరల, దేశ్ ముఖ్ ల రాజకర్ల,పటేల్ పట్వారీల, గుండెల్లో రైలు పరుగెత్తించిన. వీరనారి చాకలి ఐలమ్మ.కుల, మతాలకు అతీతంగా మట్టి మనుషులు పోరాడి విజయం సాధించిన. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి.మతం రంగు పూస్తున్న నైజాం వారసులైన నేటి మతోన్మాదులకు వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బుద్ధి చెప్పుదాం.చాకలి ఐలమ్మ పోరాట వారసత్వాన్ని మతవాదుల నుంచి కాపాడుకుందాం.
భవిష్యత్ తరానికి చరిత్రను అందిందాం.చాకలి ఐలమ్మ నీకు జోహార్లు జోహార్లు అన్నారు ఈ కార్యక్రమంలో వ్య క సా కమిటీ సభ్యులు బానోత్ అశోక్ ,పెద్దపులి బాసు , భార్మావత్ వీరన్నా, దుబాకు దాసు , అజ్మిరా శ్రీను,భార్మావత్ చక్రూ, మైనార్టి సంఘ నాయకులు షైక్ షరీఫ్ , రైతు సంగం మండలా నాయకులు అల్లీ శ్రీనివాస్ రెడ్డి ,బయ్యు సురేష్ తదితరులు పాల్గొన్నారు



## వీర నారి చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి!!



అక్షర విజేత ,శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని గోమారం గ్రామంలో 39 వ వర్ధంతి సందర్భంగా రజకసంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అధ్యక్షులు పెద్ద పట్లూరి మాధవరెడ్డి రాష్ట్ర ఆరెకటిక సంఘం అధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు. అనంతరం వారుమాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి సాకలి ఐలమ్మ సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రజక సంఘం అధ్యక్షుడు మంచోళ్ళ పోచయ్య ,సతీష్, శీను, యాదగిరి, మల్లేశా, కుంట లక్ష్మణ్, అశోక్ ,నరసింహులు, సంఘం సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు

### -తమ్ముడి కూతురు పెద్ద నాన్నకు తలకొరివి

### -ఆర్థిక సహాయాన్ని అందించిన ఆకుతోట కుమారస్వామి



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పసరగొండ పైడయ్య (80) అనే వృద్ధుడు చనిపోయాడు. తనకు కుమారులు గానీ, కుమార్తెలు గానీ లేరు. అనాధగా మృతి చెందిన పైడయ్యకు తన తమ్ముని కుమార్తె నూనె తిరుపతమ్మ తలకొరివి పెట్టిన సంఘటన పలువురిని కంటతడి పెట్టించింది. ఈ సందర్భంగా అనాధగా మృతిచెందిన పైడయ్య అంత్యక్రియలకు డబ్బులు లేకపోవడంతో..మానవత్వ విలువలు కలిగిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి స్పందించి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు.

## నాణ్యత లోపించిన కూరగాయలు..

## ఆగ్రహించిన తహసిల్దార్ సునీత



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామంలో గల మోడల్ స్కూల్, కేజీబీ పాఠశాలలను, కళాశాలలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు తహసిల్దార్ సునీత, ఆర్ ఐ సురేందర్ రెడ్డిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. అనంతరం కళాశాలల్లో, పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యాలపై ఆరా తీశారు. వంటశాలను పరిశీలించి కూరగాయలలో నాణ్యత లోపించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యమైన కూరగాయలను, సరుకులను పంపిణీ చేయాలని కాంట్రాక్టర్ ను మందలించారు.

## పిసిసి అధ్యక్షుడిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన అమీన్ పూర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం



అక్షర విజేత పటాన్చెరువు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమింపబడిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రథసారథి గౌరవనీయులు శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారి సారథ్యంలో అమీన్ పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్నా, కొల్లూరు మల్లేష్ ముదిరాజ్, సదువు మల్లేష్ ముదిరాజ్, యూసుఫ్ అలీ, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు ప్రవీణ్ నేత, భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ మరియు మాజీ వార్డు సభ్యులు రవీందర్ ముదిరాజ్, పెద్ద బానొల్ల ప్రకాష్, గోపాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, ప్రధాన కార్యదర్శులు దండు రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, సీనియర్ నాయకులు పెద్ద మల్లేష్ యాదవ్, భిక్షపతి, చుక్కారెడ్డి, సురేష్ నాయక్, బైసా కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, మహేష్ గౌడ్, చరణ్ గౌడ్, ఆశగారి లక్ష్మణ్, మహేష్ ముదిరాజ్, సత్యన్న, అమీన్పూర్ శ్రీనివాస్, మస్తాన్ నాయుడు, సుదర్శన్ సిద్ధు, ఎల్లయ్య, తిరుమల్ రెడ్డి, దీపక్ గౌడ్, అనిల్ గౌడ్, వెంకట్, బాబు, కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారత సేవ శ్రమ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం





అక్షర విజేత మరిపెడ:- కురుస్తున్న భారీ వర్షాల కు అతలాకుతలం అవుతున్న పంపు గ్రామాలలో ముంపుకు గురైన వరద బాధితులకు అండగా భారత సేవ శ్రమ సంఘం ద్వారా మూడు రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు పురుషోత్తమాయగూడెం సీతారాం తండా లో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉలేపల్లి బాలి ధర్మారం తదితర గ్రామాలకు ఈ సేవా సంఘం ద్వారా బాధితులకు అన్నదానం నిర్వహించనున్నారు. వారితో మరిపెడ ఎంపీడీవో సహకరిస్తూ అన్ని విధాలుగా వరద బాధితులకు అండగా నిలుస్తున్నారు ఈ సంఘం స్వామి వెంకటేశ్వర నంద అశోకు పాల్గొంటూ బాధితులకు అండగా నిలుస్తున్నారు. ఉండడానికి గూడు లేదు తాగడానికి నీరు లేదు కట్టు బట్టలతో సహా కొట్టుకుపోయిన వరదల కారణంగా గతంలో ఎన్నడూ లేని విధంగా వరదలు రావడంతో ప్రజలు అతలాకుతలమయ్యారు ఈ అకాల వర్షాలు కురుస్తున్న ప్రజలకు తీవ్ర నష్టం ఏర్పడింది అధికారులు కొంత వరకు ప్రజలకు సహాయం చేస్తున్నప్పటికీ సహాయ అందించడానికి వివిధ ట్రస్టుల ద్వారా బాధితులకు అండగా నిలుస్తున్నారు వారికి నిత్యవసర సరుకులు కూడా రోజుకు సంఘం వాళ్లు అండగా నిలుస్తున్నారు. ఆకెరు ఒడ్డున ఉన్న గ్రామాలు తండాలు చెక్ డ్యామ్ ల ద్వారా వరద పోవడంతో ఆ సప్పిడికి రాత్రి బవులు ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి నిద్ర పట్టట్లేదని ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని ఉంటున్నారు ఇప్పటివరకు వరద బాధితులకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందలేదని ప్రజలు వాపోతున్నారు. ఓ పక్క పంట నష్టం మరొకపక్క ఇంటి నష్టం జరిగిన మరొక పక్క ప్రాణం గుప్పట్లో ఉంచుకొని బిక్కుబిక్కుమని చూడాల్సి వస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వం సహాయం అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నేషనల్ అచీవ్మెంట్ సర్వే నమూనా పరీక్ష పరిశీలన



అక్షర విజేత కొండపాక ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న నేషనల్ అచీవ్మెంట్ సర్వే నమూనా పరీక్షను కుకునూరుపల్లి మండల ఎంఎన్ఓ బి. సత్తయ్య మండలంలోని పలు పాఠశాలలను మంగళవారం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి నమూనా పరీక్ష మంగళవారం అన్ని పాఠశాలలో మూడు, ఆరు ,తొమ్మిది తరగతి విద్యార్థులకు నిర్వహించారు. ఈ పరీక్షల నిర్వహణ తీరును ఆయన మండలంలోని తిప్పారం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కుకునూరు పల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసనా అభివృద్ధి సామర్థ్యాల పరీక్షను ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఎన్సీఈఆర్టీ నిర్వహిస్తుంది. అందులో భాగంగా ఈ సంవత్సరం నవంబర్ లో జరగనుంది. అందుకు ముందుగా నమూనా పరీక్షలు జరుగుతున్నాయి. అందులో భాగంగా మొదటి నమూనా పరీక్ష మంగళవారం జరిగింది. తిప్పారం ప్రాథమిక పాఠశాలలో పరీక్ష పేపర్ మి విడుదల చేసే విద్యార్థులకు అందజేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి తరగతిలో మొదటి ద్వితీయ స్థానం పొందిన వారికి బహుమతులు అందజేస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.

## సాకలి ఐలమ్మ పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకం

### -ఆమె ఆశయాలను కొనసాగిద్దాం..



అక్షర విజేత కొండపాక కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం రోజున తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి చిట్యాల ఐలమ్మ గారి 39 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వీర తెలంగాణ సాయుధ పోరాటంలో 1946 51 వరకు తెలంగాణ ప్రాంతంలో ఖమ్మం నల్లగొండ వరంగల్ కరీంనగర్ ప్రాంతాల్లో నైజాం,రజాకార్లకు,ముష్కర్లకు, జాగిరిదారులు,జమీందారులు,దొరలకు,దుర్మార్గులకు వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటం లో చాకలి చిట్యాల ఐలమ్మ కీలక పాత్ర పోషించిందని వారు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో అమరవీరులు రజాకారుల తుపాకీ తూటాలకు బలయ్యారని భాంచన్ దొర,నీ కాళ్లు మొక్కుతా అన్న ప్రజలు ఆయుధాలు పట్టి పోరాటం నిర్వహించారు.ఆ పోరాటంలో కడవెండి గ్రామంలో చాకలి చిట్యాల ఐలమ్మ భూమి నుండి ప్రారంభమైంది ఐలమ్మ భూమికి మద్దతుగా దొడ్డి కొమరయ్యతో మొదటి వ్యక్తిగా ప్రాణత్యాగం చేశారని వీరి పోరాటాల ఫలితంగా తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టులు పంచారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ముదోజు కనకచారి,కె.కనకయ్య,తటోజు రవీంద్ర చారి,సిఐటియు నాయకులు బర్మ కొమురయ్య,బెల్లమయ్య,బాల్ లక్ష్మి,లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు

# పచ్చటి ఆకుల పందిరిలో గణపయ్య



**అక్షర విజేత కొండపాక** కుకునూరు పల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయం ప్రాంగణంలోసాంప్రదాయంతో శాస్త్ర ప్రకారం పచ్చటి ఆకులతో పందిరివేసి పాలవెల్లి నిర్మించివరసిద్ధి వినాయకుని నవరాత్రి ఉత్సవాలు స్వామివారికి సంప్రదాయ ప్రకారం మండపాన్ని నిర్మించి శాస్త్రోక్తంగా స్వామివారి నవరోత్రోత్సవాలు జరుపుతున్న ముదిరాజ్ కుటుంబ సభ్యులందరూ కలసి సంప్రదాయం సంస్కృతి కాపాడే విధంగాముమ్ముందు కూడా సాంప్రదాయ రీతిలో శాస్త్రవేత్తంగా కార్యక్రమాలు జరుపు తు ఉత్సవాలు కూడా దీనికంటే ఇంకా వైభవంగా నిర్వహిస్తారని ఆశిస్తూ ముదిరాజు కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు ముదిరాజు కుటుంబ సభ్యులకు మరియు అందరూ కూడా మీలాగే సంస్కృతి సంప్రదాయ శాస్త్రబద్ధంగా పూజలు నిర్వహిస్తే హిందూ సమాజము హిందూ సంస్కృతి కాపాడిన వారై అన్ని గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని స్వామివారు ఎప్పుడు అందర్నీ సుభిక్షంగా ఉంచుతారని ఆశిస్తున్నాను

# తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత

**-భూస్వాములు పెత్తందారుల అరాచకాలకు ఎదురు తిరిగిన మహిళ శక్తి...**

**-తెలంగాణ సాయుధ పోరాటంలో దారి చూపిన వీర వనిత... చాకలి ఐలమ్మ.**

**-తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య**



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి :** తెలంగాణలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత... భూస్వాముల పెత్తందారుల అరాచకాలకు ఎదురు తిరిగిన మహిళా శక్తి... తెలంగాణ సాయుధ పోరాటంలో దారి చూపున వీర వనిత... అని తెలంగాణ రజక వృత్తాల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు నలుగురి రామలింగం, మున్సిపల్ చైర్మన్ మంగళ పెల్లి రామచంద్రయ్య, సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లు హాజరై సంయుక్తంగా మాట్లాడుతూ,1919 లో వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించిందనీ. పాలకుర్తి కి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం తో వీరికి ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు జన్మించారని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారంగా ఉండేదని.. ఆనాటి నిజాం సంస్థానంలో తెలంగాణ భాగంగా ఉండేదనీ 1940 లలో దొరలు, దేశ్ ముఖ్ లు, దేశ్ పాండేలు, భూస్వాములు, పెత్తందార్లు, నిజాం రాజుకు కప్పం కడుతూ గ్రామాలపై అధికారం చలాయించేవారు. ప్రజలను వివిధ రకాల పన్నుల పేరుతో పీడించడం,వెట్టి చాకిరి చేయించడం. కుల వృత్తితో కుటుంబం గడవడం గగమనవడంతో... వ్యవసాయం చేయాలని ఐలమ్మ భావించిందనీ. పాలకుర్తికి పక్కనే ఉన్న మల్లంపల్లి దొర కుటుంబానికి చెందిన ఉత్తంరాజు జయప్రదాదేవి వద్ద 40 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుందనీ... విసునూరు దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డికి అది సహించలేదనీ...ఆమెపై కక్ష పెంచుకున్నాడు. కౌలుకు తీసుకున్న భూమిలో కాపుకొచ్చిన పంటను కాజేయాలని పన్నాగం పన్నాడు. గూండాలను పురమాయించాడు.

ఐలమ్మ చూపిన పోరు దారిలో సాయుధ రైతాంగ పోరాటం విజయవంతమైందనీ.దొరలు గడీలు వదిలి పారిపోయారు.ఆ తర్వాత దొరల భూములను కమ్యూనిస్టులు ప్రజలకు పంచారనీ ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటంలో ముందంజలో ఉండి తనకు జరిగిన అన్యాయాలకు ఎదురోడి తనకు న్యాయం జరిగే వరకు పోరాడిన వీరేవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. రజకులందరూ మునుముందు ఈ వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని తమ సమస్యలను అధిగమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు నిమ్మల సోమయ్య, మండల కార్యదర్శి పొడకంటి శేఖర్, తొర్రూర్ టౌన్ అధ్యక్షులు చింతల మధు, టౌన్ కార్యదర్శి చింతల రాజు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్స్ మరియు మండల నాయకులు వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**-సూర్యపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.**





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు,పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ మాట్లాడుతూ..

వీర తెలంగాణ విప్లవ పోరాటం లో విసునూరి భూస్వాములను ఏదిరించి తరిమి కొట్టిన వీరవనీత చాకలి ఐలమ్మ ఆదర్శం, త్యాగం మరువలేనిది. తన పంట పొలాలను రక్షించడమే కాకుండా, సబండ కులాల పంట పొలాల రక్షించి, వారికి వేల ఎకరాల పంట పొలాలను పంచిపెట్టిన ఘనత ఐలమ్మదని కొనియాడారు. అటువంటి ఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండ్ పై లేకపోవడం బాధాకరమన్నారు. అలాగే సూర్యాపేటలో కూడా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పాలని అన్నారు. సమాజంలో కులగనన జరగాలని, ఎవరు ఎంతో వారికంత వాటాను చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షులు బూతరాజు ఉపేందర్, ఏనుగంటి లింగయ్య, ఎల్లయ్య, బిక్షం, సోమయ్య, వెంకన్న, భద్రయ్య, మహిళా జిల్లా నాయకులు అన్నపర్తి పద్మ, చెరుకు యాకలక్ష్మి, భూతరాజు శైలజ, కోడూరు నిర్మల, ఎల్లుట్ల పద్మ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ములకలపల్లి మల్లేష్, ఆత్మకూరు మండల అధ్యక్షులు కోడి రవి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోయిల్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.

# ఐలుమల్లు,కుటుంబాన్ని పరామర్శించిన చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం , ముల్కల పల్లి గ్రామానికి చెందిన ఆషాడపు ఐలుమల్లు అనారోగ్య కారణాల ఇటీవల మరణించించగా వారి కుటుంబాన్ని ఆర్టిఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్ల గౌడ్ పరామర్శించి.,ఐలమల్లు ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు.మృతుని, కుటుంబానికి,భగవంతుడు మనో ధైర్యం కల్పించాలని వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు .

ఈ కార్యక్ర మంలో బంధుమిత్రులు మరియు కల్లెపెల్లి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ అచీవ్మెంట్ సర్వే 2024 ప్రాక్టీస్ టెస్టును సందర్శించిన నోడల్ అధికారి లింగాల కుమారస్వామి



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** రాష్ట్రస్థాయిలో జరిగిన నేషనల్ అచీవ్మెంట్ సర్వే 2024 మొదటి ప్రాక్టీస్ టెస్ట్ ను అన్ని పాఠశాలలో 3వ, 6వ, 9వ తరగతులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించబడినది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల-పిడిసిల్ల, మొట్లపల్లి, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల- ముల్కలపల్లి లో పరీక్ష జరుగుతున్న విధానాన్ని స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్, మండల నోడల్ అధికారి లింగాల కుమారస్వామి సందర్శించి, తగు సలహాలు సూచనలు చేశారు. అనంతరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

# అబుదాబిలో జరిగే ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతం చేయండి



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 15న దుబాయిలోని ఆబుదాబిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే గ్లోబల్ కన్వెన్షన్ సమ్మిట్ ను జయప్రదం చేయాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ కన్వెన్షన్ సమ్మిట్ మీడియా చైర్మన్, కోర్ కమిటీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, ప్రఖ్యాత చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కౌటికె విఠల్ అన్నారు. అంతర్జాతీయంగా జరుగుతున్న ఈ సదస్సు ఎంతో ప్రతిష్టాత్మ కమైనది అనిఇందులో అంతర్జాతీయ వ్యాపార సదస్సుతోపాటు, మంత్రముగ్ధం చేసే సాంస్కృతిక కార్యక్రమాలు యువతకు ఉద్యోగ అవకాశాలు, వార్తలేఖ ఆవిష్కరణ, యువజన కార్యక్రమాలు, ప్రతిష్టాత్మక అవార్డులు, స్టార్ట్ అప్ అవకాశాలు, పోటీ ప్రపంచంలో నూతన వ్యాపార అవకాశాల తోపాటు వివిధ ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాల్గొన్న వారికి లక్కీ డ్రా లో విలువైన బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ గ్లోబల్ కన్వెన్షన్ కు ప్రపంచ నలుమూలల నుండి ప్రముఖులు, వీఐపీలు, వివిధ రంగాల్లో రాణిస్తున్న వ్యాపార ప్రతినిదులు ఈ సమ్మిట్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఎంతో అనుభవం గల శ్రేయాస్ మీడియా ద్వారా ఈ ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అబుదాబిలో జరిగే ఈ గ్లోబల్ కన్వెన్షన్ కు అందరిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని, మీరు సన్నధమయ్యేటప్పుడు విమాన టికెట్లు, వీసా, స్థానిక కరెన్సీ ,మెడికల్ కిట్టు, పాస్పోర్టు వాం యూనిఫారం, ప్రయాణ బీమా కాఫీ, వామ్ ఐడి కార్డు తో పాటు ప్రయాణ సామాగ్రితో సన్నద్ధం కావాలని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ సమ్మిట్ ను ఆర్యవైశు ్యలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సాయిబాబా స్వామి అనుగ్రహం పొందాలి

-ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

-సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి



అక్షరవిజేత, దేవరకొండ : ప్రతి ఒక్కరు సాయిబాబా స్వామి అనుగ్రహం పొందాలి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో గణనాథుని మరియు సాయినాథుని అర్చన నిర్వహించి ఆశీర్వచనం పొందినారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దూదిపాల శ్రీధర్ రెడ్డి ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 10 మందికి రూ.14.500 వేల రూపాయలు జరిమానా

అక్షర విజేత సిద్దిపేట సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 10, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 10 మందికి ? 14,500/-వేల రూపాయల జరిమాన విధించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# సీఎంఆర్ ఎఫ్ చెక్కులు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే

-పేదలు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తా



అక్షరవిజేత, దేవరకొండ : దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హాజరై,అర్హులైన 10మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేసిన దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు పెళ్ళికి వరంగా మారిందన్నారు. దేశంలోనే ఈ పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు అనంతరం ముఖ్యంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ తహసీల్దార్ సంతోష్ కిరణ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి,మాజి ఎంపీపీ జాని యాదవ్,మాజి మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్,మాజి పట్టణ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,కౌన్సిలర్ సైదులు, యువజన నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి డిజిటల్ డీజే సౌండ్ బంద్



అక్షర విజేత రామకృష్ణాపూర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ యస్.ఐ.రాజశేఖర్ మాట్లాడుతూ డీజే యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చినారు.ఎక్కడ కూడ డీజే లకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేనందున వినాయక నవరాత్రులు పురస్కరించుకొని మండపాల వద్ద, వినాయక నిమజ్జనం రోజున ఎట్టిపరిస్థితుల్లోను డీజే లు పెట్టకూడదని. ముందస్తూ చర్యగా (13) మంది డీజే యజమానులను మందమర్రి ఎం ఆర్ ఓ ముందు హాజరు పరిచి వారిని బైండొవర్ చేయడం జరిగిందనీ ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా డీజే లు పెట్టిన వారికి సంహరించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై. రాజశేఖర్ తెలిపారు.

# బోర్పాట్ల ఆపోటోరియా పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

-పరిశ్రమ ముందు స్థానిక యువకులు నిరసన దీక్షలు ప్రారంభం

-కాలుష్యం స్థానికులకు ఉద్యోగాలు స్థానికేతరులకు ఇదేమి న్యాయం

-ధర్నాకు రక్షణ కల్పించాలని పోలీసు లను ఆశ్రయించిన యువత






అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర పోరాటం ప్రారంభం అయ్యిందే నీళ్ళు, నిధులు, నియామకాల కొరకు. కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు అవుతున్న నీళ్ళు, నిధులు, నియామకాల మాత్రం తెలంగాణ ప్రజలకు దక్కలేదని ఈ ధర్నా వల్ల తేట తెల్లమయింది. వివరాల్లోకి వెలితె సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలంలోని బోర్పాట్ల గ్రామంలో ఉన్న ఆప్టోరియ కెమికల్ పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ నిరసన దీక్షలు మంగళవారం నాడు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్, ఈస్టు గోదావరి, వెస్ట్ గోదావరి, కాకినాడ వంటి పట్టణాల నుండి మరియు ఇతర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులను తీసుక వచ్చి బోర్పాట్ల గ్రామంలో ఆప్టోరియా పరిశ్రమలో పనిచేపిస్తూ వారినే పర్మినెంట్ చేస్తున్నారు. కాని ప్రతిరోజు ఈ పరిశ్రమ విష వాయువులు పీలుస్తూ, కాలుష్యపు నీటిని సేవిస్తూ జీవనం సాగిస్తున్న బోర్పాట్ల పరిసర ప్రాంతాల్లో నివసించే యువతకు మాత్రం పరిశ్రమ యాజమాన్యం మొండి చెయ్యి చూపిస్తుంది. స్థానికులను కాంట్రాక్టు కార్మికులుగా, తోట మాలీలుగా పనిచేపిస్తూ స్థానికులను అవమాన పరుస్తున్నది. దీనినికి మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు మొదలు పెట్టారు. బిఆర్ఎస్ కార్మిక సంఘం కూడ తమ మద్దతు ప్రకటించింది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని శాంతి యుతంగా నిరసన దీక్షలు చేపట్టారు. పరిశ్రమ తీరుపై పలు నినాదాలు చేస్తూ యాజమాన్యం మొండివైకరిని ఎండగట్టారు. కాలుష్యం తమకు ఉద్యోగాలు ఇతరులకు ఏలా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్, కమలాకర్, మల్లేశం, నాగరాజు తొ పాటు యువకులు భారీఎత్తున పాల్గొని నిరసనలు తెలిపారు.

# కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక చేయూత చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి సూర్యాపేట జిల్లా ఆర్మడ్ విభాగం నందు పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాములు ఇటీవల రోడ్డు ప్రమాదం నందు ఆకాలంగా మరణించడం జరిగినది. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా ఇతని కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల చెక్కును ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు రాములు కుటుంబ సభ్యులకు అందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. చేయూత పథకం సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం నందు ఏవో మంజు భార్గవి , పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, ఆర్.ఎస్.ఐ సాయిరాం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# వరదబాదిత జర్నలిస్ట్ ల కుటుంబాలకు టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆర్థికసహాయం..

-రూ.10వేల నగదును అందజేసిన జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్

అక్షర విజేత మరిపెడ:- ఇటీవల కురిసిన వర్షాలు అన్నివర్గాలను అతలాకుతలం చేసాయి. మరిపెడ మండలం ఉల్లెపల్లిలో వరదబీభత్సంతో ప్రజలు తల్లడిల్లిపోయారు.

ఉల్లెపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ తిరుమలరావు, ఉల్లెపల్లితండాకు చెందిన జర్నలిస్ట్ తిరుపతి ల ఇండ్లలోనికి తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో మనిషి నిలివెడు నీరు చేరడంతో కట్టుబట్టలతో బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నారు.

ప్రస్తుతం పరిస్థితి కుదుటపడినా తీవ్రమైన నష్టం మాత్రం మిగిలింది.గ్రామంలో సుమారు 120కుటుంబాల పరిస్థితి ఇలాగే ఉంది.జర్నలిస్ట్ లు, టియుడబ్ల్యూజే ఐజేయు సభ్యులు అయిన వారిరువురికి దైర్యం చెప్పాలనే ఆలోచనతో టియుడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ఆద్వర్యంలో యూనియన్ బృందం ఉల్లెపల్లిలోని వారి ఇండ్లకు వెల్లింది. ఇరువురికి అన్నిరకాలుగా అండగా ఉంటామని దైర్యం చెప్పిన అనంతరం. తిరుమలరావు కు రూ.5,000లి /- తిరుపతినాయక్ కు రూ.5,000/- మొత్తంగా పదివేలరూపాయల ఆర్థికసహాయాన్ని నగదు రూపంలో వారిద్దరికీ అందజేయడం జరిగింది.

తమ ఇబ్బందిని గుర్తించి, ప్రయాణం ఇబ్బందిగా ఉన్న ఉల్లెపల్లికి వచ్చి దైర్యం అందించి, రూ.10వేల నగదు సహాయాన్ని కూడా అందజేసిన



టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ అద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కు, రాష్ట్ర, జిల్లా నాయకులకు, మండల బాద్యులకు ఇద్దరు జర్నలిస్ట్ లు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు గందసిరి రవి, జిల్లాసహాయకార్యదర్శి జిన్న లచ్చయ్య, మరిపెడ మండల ప్రధానకార్యదర్శి మచ్చ రాజేష్, కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్, సంఘ బాద్యులు పసునూటి వేణుగోపాల్, పోతుల గోవర్ధన్, బోడపట్ల సతీష్ గౌడ్ మునవత్ రవికుమార్ బోడ శ్రీనివాస్, ప్రవీణ్ నాయక్, శ్రీకుమార్, శ్రీశైలం, బండి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి సభ్యత్వం పొందిన సిర్పూర్ ఎమ్మెల్యే

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం బీజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబుకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గోనె శ్యాంసుందర్ రావు సభ్యత్వ నమోదు పత్రాన్ని అందించారు. సిర్పూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాలో లక్ష 20 వేల మందిని బీజేపి సభ్యత్వంలో చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.



# అధిక సాంద్రత పత్తి పంటలు పరిశీలన



అక్షర విజేత కొండపాక కుకునూరుపల్లి : మండలంలోని అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగు చేస్తున్న రైతుల పంటలు కృషి విజ్ఞాన కేంద్రం, తునికి కేంద్రం వారు శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్ దత్తాత్రేయ నల్కర్. డాక్టర్ పి. రవికుమార్. డాక్టర్ ఎన్. ప్రతాప్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి , గోవింద రాజు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక, శ్రీహరి పాల్గొన్నారు. క్షేత్ర సందర్శనలో భాగంగా రైతులకు ప్రస్తుత పంటలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అందులో ముఖ్యంగా రసం పీల్చు పురుగుల నివారణకు ఎఫిడోపైరోఫిన్ మందు (2 ml / lit నీటికి) మరియు మొక్క పెరుగుదలను నియంత్రించడానికి మరియు కణుపుల మధ్య దూరం తగ్గించడానికి మెపిక్వాట్ క్లోరైడ్ (చమత్కార) 1 ml/lit% నీటికి కలిపి పిచికారి చేయవలసని సూచించారు.

ప్రత్తి పొలంలో నీరు ఉంటే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకి మొక్కలు చనిపోయే అవకాశం ఉంది కాబట్టి నీరు నిల్వ ఉండకుండా కాల్వలు చేసి బయటకు తీయాలి. పూత, హీదె మరియు కాయ రాలుట నివారించడానికి 10 గ్రాముల 13-0-45 మాదును లీటరు నీటికి కలిపి పిచికారి చేయగలరని సూచించారు. అంతేగాక కాయకుళ్ళు నివారణకు 3 గ్రాముల. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయగలరని సూచించారు.

# మానవత్వం చాటుకున్న ఖలీర్ బ్రదర్స్



అక్షర విజేత మరిపెడ:- మరిపెడ మండలం ఊళ్లేపల్లి గ్రామంలోమహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఖలీల్ బ్రదర్స్ నన్నెసాబ్ సాహబ్ మెమోరియల్చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆకెరు వరద బాధితుల కోసం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆకెరు ఉగ్రరూపానికి ఉల్లేపల్లి గ్రామం కన్నీళ్లు పెట్టుకుంది. ఎటుచూసినా వరద ముంపు ప్రాంతాలే కనిపిస్తున్నాయి. వేలాది మంది కట్టుబట్టలతో మిగిలిపోయారు. సర్వం కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారు. బురదలో కూరుకుపోయిన ఇండ్లు ఎటు చూసిన బాధితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.వేలాది మంది కట్టుబట్టలతో నిరాశ్రయులయ్యారు.ఊహించుకుంటేనే వెన్నులో వణుకు పుట్టే పరిస్థితి.ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వరద బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి మహబూబాద్ జిల్లా -మరిపెడ మండలం పౌరుడిధి అని అన్నారు.

వరద బాధితులను ఆదుకోవడానికి చేతనైనంత సహాయన్ని అందించి మానవత్వాన్ని చాటుకోవాల్సిన సమయం ఇది. షేక్ ఖదీర్ బ్రదర్స్ అన్నారు

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన జన సేన పార్టీ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి భైంసా పట్టణం లోని విశ్రాంతి భవనం ముందర ఐలమ్మ గద్దె వద్ద వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన జన సేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో అనేక పోరాటాల ఫలితంగా ఐలమ్మ వర్ధంతి, జయంతి లను అధికారికంగా ప్రకటించారు. కానీ ఇప్పుడు వున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో అసెంబ్లీ సాక్షిగా రజకుల చిరకాల వాంఛ రజకుల ను ఎస్సి జాబితాలో చేర్చాలనే అంశాన్ని ప్రస్తావన చేశారు.కాబట్టి వెంటనే ప్రభుత్వం రజకుల ను ఎస్సి జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రజకుల కు అనేక చోట్ల అన్యాయాలు,అక్రమాలు,హత్యలు, బహిష్కరణలు జరుగుతున్నాయి.వాటిని వెంటనే అరికట్టి అట్రాసిటీ కేసు నమోదు ప్రక్రియ నిర్వహించాలనీ.

ఆనాటి కాలంలో ఐలమ్మ వీరోచిత పోరాటం చేసి దొరలు,భూస్వాముల దగ్గర నుండి లక్షల ఎకరాల భూమిని సాధించారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో రజకుల కు అందరికీ మూడు ఎకరాల భూమిని కేటాయించి అన్ని సంక్షేమ పథకాల్లో అర్హులుగా చేర్చాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు,తాలోడ్ శ్రీనివాస్,రజక సంఘం నాయకులు బాబు,రాందాస్,ముత్యం,లక్ష్మి, గంగమణి,ఎస్సి, ఎస్టి,బీసీ,నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై సిద్దిపేట పోలీసుల దాడి



అక్షర విజేత సిద్దిపేట మంగళవారం రోజు సాయంత్రం సమయమున సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగీలా దాబా చౌరస్తా సమీపంలో లారీ అసోసియేషన్ ఆఫీస్ పరిసర ప్రాంతాల్లో లారీ వెనక క్యాబిన్లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కలిసి వెళ్లి రైడ్ చేయగా 10 మంది వ్యక్తులను వ్యక్తులు కలసి పేకాడుతుండగా అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 8,365/- వేల రూపాయలు, 11మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు,

సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.పేకాట ఆడిన వారి వివరాలు ఓరం పద్మారెడ్డి.దేశెట్టి శ్రీనివాస్.చెప్యాల అమరేందర్ రెడ్డి.గోవిందారం కనకయ్య .కానుగుల కనకయ్య.పిండి అంజయ్య. కావటి నరసయ్య.పిండి శ్రీనివాస్.రాజబోయిన యాదగిరి.మహ్మద్ ఖలీల్ .అందరి నివాసం సిద్దిపేట పట్టణం



ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# చెత్తా చెదరంగా మరీనా నందనవనం కాలనీ





అక్షరవిజేత,ఎల్ బి నగర్ : నందనవనం వాంబే కాలనీ లో ప్రభుత్వ గవర్మెంట్ అపార్టమెంట్స్ మధ్యలో రోజు రోజుకు పేరుకుపోతున చెత్త చెదరంగా మారింది నిత్యం రోజూ మున్సిపాల్ అధికారులు చెత్త ను సేకరించకపోవడం తో ఇలా పేరుకుపోయింది దీని వలన చుట్టూ పక్కల ఉన్న కుటుంబాలకు చాలా ఇబందీ కారంగా మారింది రోజు దోమల బెరద అలాగే దుర్వాసన తో ఇబంది పడుతున్నారు అనేక అంటు వ్యాధులకు గురిఅవుతున్నారు కావున వెంటనే కాలనీ పెద్దలు స్పందించి మున్సిపల్ అధికారుల చేత చెత్తను తొలగించాలని కాలనీ ప్రజలు వాపోతున్నారు.

# క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవద్దు



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి: ప్రపంచ ఆత్మహత్య నివారణ దినం సందర్భంగా సూర్యాపేట లో గల పాలిటెక్నిక్ కళాశాల యందు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మహత్య నివారణ పై అవగాహన సదస్సును మంగళ వారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులుషేక్. అలీముద్దిన్ మాట్లాడుతూ యువత క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోరాదని జీవితంలో పోరాడి సాధించాలని సూచిస్తూ ఆత్మహత్యలు లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపు నిచ్చారు. “ఆత్మహత్యలు వద్దు - ఆత్మవిశ్వాసమే ముద్దు”. అని తెలిపినారు. కళాశాల ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణకు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేస్తున్న కృషి గొప్పదని ,ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ యువతకు ఆదర్శ ప్రాయమని తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించినారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, ఫౌండేషన్ సభ్యులు ఇక్బాల్,భాస్కర్ , జావిద్ ,ప్రసాద్ కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి సీనియర్ నాయకుడు పోలీస్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

## -జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు, గ్రామ ప్రజలు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి బిజెపి సీనియర్ నాయకుడు పోలీస్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం శ్రీనివాస్ రెడ్డి స్నేహితులు, అభిమానులు గ్రామ ప్రజల మధ్యలో జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయుటకు అహర్నిశలు కృషి చేసిన పోలీస్ శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు అని కెరెల్లి గ్రామ మిత్ర బృందం తెలిపారు. ధారూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో బిజెపి సీనియర్ నాయకుడు పోలీస్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మిత్ర బృందం బంధువర్గం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి అష్టైశ్వర్యాలతో సిరిసంపదలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు భారతీయ జనతా పార్టీలో దినదినాభివృద్ధి చెందుతూ ఉన్నత రాజకీయ పదవులను చేపట్టాలని వారు కోరుకున్నారు ఒక సామాన్య కార్యకర్తగా పార్టీకి సేవ చేసిన వ్యక్తిని అధిష్టానం తప్పనిసరిగా గుర్తించి గురుతల బాధ్యతలు అప్పగిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు రాబోవు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు విశ్వసనీయంగా కృషి చేయాలని వారు సూచించారు. పోలీస్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలలో మంగమ్మోల్ల రామకృష్ణారెడ్డి, మంగమోల్ల వెంకటరామిరెడ్డి, సక్కీల యాదయ్య, మెతుకు సాయిలు,, బాపనోళ్ళ బలవంత్ రెడ్డి, భానూరి అనిల్, జిల్లాపాటి కృష్ణారెడ్డి మల్రెడ్డిపల్లి యాదవ రెడ్డి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో: సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి చేవెళ్ల మండల కేంద్రంలోని శంకర్పల్లి చౌరస్తా దగ్గర విగ్రహానికి స్థానిక సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల నియోజవర్గం కన్వీనర్ కే రామస్వామి విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,తెలంగాణ తల్లి ముద్దుబిడ్డ భూమి కోసం భుక్తి కోసం ఆత్మగౌరవం కోసం విరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. విసునూరు రామచంద్రారెడ్డి నైజాం గుండాలకు వ్యతిరేకంగా జరిగిన భూ పోరాటంలో పోరాడి వీరమరణం పొందిన సాయుధ పోరాట యోధురాలని ఆయన పేర్కొన్నారు వారి ఆశయాలను నేటితరము యువతి యువకులు ఆచరించాలని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం చేవెళ్ల మండల అధ్యక్షురాలు వడ్ల మంజుల,గీత,పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్,ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ,లలిత,సువర్ణ,రమాదేవి,భాగ్యమ్మ,వెంకటమ్మ,తదితరులు పాల్గొన్నారు...

# ఎస్సీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి రాజారత్నం



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు మండల ప్రత్యేక అధికారి రాజారత్నం..మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఉన్న ఎస్సీ బాలుర వసతిగృహాన్ని మండల అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి తో కలిసి ప్రత్యేక అధికారి రాజారత్నం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా హాస్టల్ భవనం,మరుగుదొడ్లను,పరిసరాలను పరిశీలించారు అనంతరం వంటగదిని పరిశీలించారు. వంటగది, మరుగుదొడ్ల గదులు శిథిలావస్థకు చేరుకుందని,ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారిస్తానని చెప్పారు. ప్రత్యేక అధికారి వెంట మండల అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి,ఎంపీవో కిష్టయ్య,కొత్తపేట గ్రామపంచాయతీ కార్యదర్శి,తదితరులు ఉన్నారు...

# ఈ నెల 16నే నిమజ్జనం. ఎలాంటి మినహాయింపు లేదు

**-మినీ ట్యాంక్ బండ్ ను పరిశీలించిన ఆర్డీఓ వేణుమాధవరావు, డీఎస్పీ రవి, ఆయా శాఖల అధికారులు**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటున్న భక్తులు ఈ నెల 16నే గణేష్ నిమజ్జనోత్సవం చేయాలని ఎవరికి ఎలాంటి మినహాయింపు లేదని. ఆర్డీఓ వేణు మాదవరావు, డీఎస్పీ రవి, మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ లు సూచించారు. ఈ నెల 16న గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన ఏర్పాట్లను మంగళవారం స్థానిక సద్దులు చెరువు మినీ ట్యాంక్ బండ్పై పరిశీలించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో 400ల విగ్రహాల వరకు ఉండడంతో మూడు పెద్ద క్రైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గణేష్ శోభాయాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్ను కూడా రూపొందించడం జరిగిందని అన్నారు. నిమజ్జనం సందర్భంగా రోడ్లపై గుండలను పూడ్చడం, లైటింగ్ ఏర్పాటు చేయడం, చెరువు ఆవరణలో రెడ్ మిక్స్ పోయడంతో పాటు ఎలాంటి అపశృతులు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆయా శాఖల అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్, పట్టణ సీఐ రాజశేఖర్, ఇరిగేషన్ డిఇ రమేష్, ఎఇ పాండు, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీనాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్, రంగరాజు రుక్మారావులతో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను స్పూర్తిని కొనసాగించాలి



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : ఆనాటి పాలకులు ఏ విధంగా హింసించారో తనలిపోరాటం ద్వారా ప్రపంచానికి తెలిపిన వీర వనిత త్పోరాటం ద్వారా ప్రపంచానికి తెలిపిన వీర వనిత

తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిని కొనసాగించుటకు అందరం కృషి చేయాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవ అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంతంగి వీరస్వామి గౌడ్ మాట్లాడుతు ఆనాటి పాలకులు ఏ విధంగా ప్రజలను హింసించారో తన పోరాటం ద్వారా ప్రపంచానికి తెలిపిన వీర వనిత చాకలి ఐలమ్మ అని తేలిపారు.ప్రత్యేకంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి గొప్ప చరిత్ర ఉందని. తెలంగాణ కోసం గొప్ప పోరాటాలు చేసిన వారిలో చాకలి ఐలమ్మ ఒకరని తెలిపారు.గత పోరాట ఫలితాలే నేటి స్వాతంత్ర్య తెలంగాణ అని, వాటి బీజాలను నేటి వ్యక్తులు మర్చిపోతున్నారని,ప్రజలలో చైతన్యం తీసుకొచ్చిన పొరటయోధులను గుర్తు పెట్టుకోవాలని పంతంగి వీరస్వామి గౌడ్ కోరారు. చదువుతోనే ప్రజలలో చైతన్యం కలుగుతుందని ,స్థిరమైన ప్రణాళిక తీసుకొని అంధరూ కలిసి పరిష్కారం కోసం అన్వేషించాలి. సమాజంలో వెనుకబడిన వారికి సాయం అందించేందుకు ముందుకు రావాలని, సమాజంలో ఎన్నో అవకాశం వస్తుంటాయి వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు పోవాలని పంతంగి వీరస్వామి గౌడ్ సూచించారు. చాకలి ఐలమ్మ ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని, సమాజంలో మహిళలు ముందుకు వచ్చినప్పుడు అసలైన చైతన్య కలుగుతుందని పేర్కోన్నారు. మహానుభావుల ఆశయాలు, ఆకాంక్షలు స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ ఉపాధ్యక్షుడు పట్టణ గౌరవ సలహాదారుడు మండాది గోపాల్ రెడ్డి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్ ఉపాధ్యక్షుడు అయిత గాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపద్దుల చైర్మన్ గా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

**-ఎమ్మెల్యే ను సన్మానించిన కేశంపేట మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి.**



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: ప్రజాపద్దుల చైర్మన్ గా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం కొత్తూరులో నిర్వహించిన సమావేశంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు పాల్గొని ఎమ్మెల్యే శంకర్ ను సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ,,ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకులు,స్నేహశీలి శంకర్ అని కొనియాడారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు...

# జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆధ్వర్యంలో వరద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ఐదు లక్షల చెక్కును అందజేసిన డిప్యూటీ కలెక్టర్**



అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలోని కొడిచీర గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మొండి వాగులో కొట్టుకుపోయి మరణించడం జరిగింది..విషయం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు దృష్టికి తీసుకురాగా..

ఎమ్మెల్యే వెంటనే స్పందించి స్థానిక మండల ఎమ్మార్వో, ఎస్సైలతో మాట్లాడి వివరాలు సేకరించి పై అధికారులకు పంపించారు.. ప్రభుత్వం వరద బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం విడుదల చేసిన సందర్భంగా.. ఈరోజు సురేష్ భార్య పోచవ్వకు డిప్యూటీ కలెక్టర్ 5 లక్షల రూపాయల చెక్కును అందించారు..

# ప్రశాంతంగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలి.



అక్షర విజేత:చిగురుమామిడి : కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన వినాయక మండప నిర్వహకులతో మంగళవారం సిఐ స్వామి,ఎస్ఐ రాజేష్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు పాటించవలసిన పలు సూచనలను ఇచ్చారు. మండపాలలో డీజేలకు పర్మిషన్ లేదన్నారు. ఎవ్వరైనా సూచనలను ఉల్లంఘించిన వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




అక్షర విజేత మరిపెడ:- మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మండలం లో వరద ముంపు గ్రామలైన సీతారాం తండ, బాలిం ధర్మారం,ఉల్లేపల్లిల లో పరకాజాల్ తండ దారవత్ తండ మరిపెడ మున్సిపాలిటీ లోక్య తండాలో వైద్యశిబిరాలు నిర్వహించడం జరిగింది.ఈ శిబిరాల్లో మొత్తం 180మందికి పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ప్రజలు ఈ సీజన్ లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమలు, ఈగలు ఇంటి పరిసరాల్లో లేకుండా జాగ్రత్త పడాలని, జ్వరాలు ఏమైనా వస్తే స్థానిక వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి ,పల్లె దవాఖాన సిబ్బంది అఖిల,సిరి,తరణి, సూపెర్వైసోర్స్ సుదర్శన్, ఆచార్యులు, నర్సయ్య ఏఎన్ఎం పద్మ,చంద్ర కళ, విజయ తులసి, రాములమ్మ,ఝాన్సీ,కీర్తి, అశ్విని,ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

అక్షరవిజేత, దేవరకొండ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు



భూస్వాములపై గర్జించిన సివంగి చాకలి ఐలమ్మ నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో పాల్గొని ఆమె విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వాములపై గర్జించిన సివంగి చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు.తెలంగాణ వీరవనిత,ఆధునిక సమాజ స్థాపనకు నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి,దేశ్ ముఖ్,రజాకార్ల అరాచకాలపై ఎదురుతిరిగిన ధీశాలి, తెలంగాణ రైతాంగ విప్లవ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ చాకలి ఐలమ్మ అని అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు అని గుర్తు చేశారు.ఆధిపత్య వాదం ఎక్కు పెట్టిన ఆయుధం, అన్యాయాన్ని నిలదీసిన వీరవనిత, వివక్షత పై చైతన్య పోరాడిన యోధురాలు అని ఆయన తెలిపారు.దొరతనము ఎదిరించి వీరత్వం, భూస్వాములపై గర్జించిన సివంగి అని కొనియాడారు.ఆకలికి అతి చేరువైన చాకలి కులంలో పుట్టి చీమల శతక చేతి వృత్తి దారులు అరిగొస పడుతున్న కాలంలో భూస్వాములు పటేళ్లు పట్వారీల కాళ్ల కింద నలిగిపోతున్న వర్గాల కు పోరాట మార్గం చూపిన ఆశాదీపం అని,ప్రతి ఒక్కరు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఆడ పిల్లల మీద అత్యాచారాలను ప్రతిఘటించాలని అన్నారు.ప్రతి ఆడబిడ్డ చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను గ్రంథాలయాల్లో పాఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టి ప్రచారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు బాబా,చంద్రమౌళి, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,మండల అధ్యక్షుడు జెల్ల రేణు గౌడ్, మహమ్మద్ ఇలియస్ పటేల్,అఫ్రోజ్,మేడం రాములు, వడ్త్య బాలు,గందూరి లక్ష్మణ్,ఎస్ కె. జమీర్ బాబా,పగిడిమర్రి సతీష్,లెండల లక్ష్మీకాంత్,లోకేష్,శివ,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చిట్యాల చాకలి ఐలమ్మ గారి 39 వ వర్ధంతి



అక్షర విజేత రామకృష్ణాపూర్ రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక బీ జోన్ రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మన్న ఎస్ ఆర్ కే స్కూల్ కరస్పాండెంట్ ఉప్పలయ్య రజక సంఘం అధ్యక్షులు నడిగొట తిరుపతి మహిళా అధ్యక్షురాలు జలిగం రాజేశ్వరి కోశాధికారి కంచర్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మణికంత రాజయ్య ఆఫీస్ ఇంచార్జ్ రాంబాబు సభ్యులు తిరుపతి రాములు సంపతి నాగరాజు సమ్మయ్య మల్లయ్య కనకయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే సెప్టెంబర్26న చిట్యాల చాకలి ఐలమ్మ జయంతినీ ప్రతి జిల్లాల వారిగా ఊరురా జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవాలని తెలిపారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారంతీసుకోవాలి అంటున్న సిడిపిఓ పి పద్మావతి



గోపాలపురం మండలం అక్షర విజేత, గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం తీసుకోవాలి అంటున్న సిడిపిఓ పి పద్మావతి అన్నారు. మంగళవారం మండలంలోని గుడ్డిగూడెం గ్రామం లో ప్రాజెక్టు పరిధిలో డిసెంబర్ 1 తేదీ నుండి 30వ తేదీ వరకు సంపూర్ణ పౌష్టికాహారం మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ మొదలుకొని బిడ్డను ప్రసవించే వరకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రం వర్కర్స్ ఆయాలు అందించే సేవలను గూర్చి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారం గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోని ఆరోగ్యం వంతంగా ఉండాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మడిచర్ల ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సంపూర్ణ పోష్టిక ఆహార అందిస్తుంది. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడి సూపర్వైజర్ వెంకట రమణమ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లి ముడిపాలు పట్టించాలని, పిల్లలు వ్యాధి నిరోధక సత్తి కలిగి ఉంటారని, అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ సిబ్బంది, ఎం, త్రిమూర్తులు, అంగన్వాడి వర్కర్స్ కే రజిని, ఎం, మహాలక్ష్మి, ఆయాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన నోడల్ అధికారి రమణారావు



అక్షర విజేత పిట్లం. కామరెడ్డి జిల్లా పిట్లం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిల్లర్గి మరియు ప్రాథమిక పాఠశాల పాఠశాలను మండల నోడల్ అధికారి రమణ రావు గారు సందర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు హరి సింగ్, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# పోషణ అభియాన్ కార్యక్రమం





అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా మద్నూర్ ప్రాజెక్టు పరిధిలోని ఎంపీ ఓ ఆఫీసులో మంగళవారం రోజున ప్రాజెక్టు మీటింగ్ నిర్వహించడం జరిగింది దాంతోపాటు పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మేడం కళావతి రాథోడ్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో పరిశుభ్రత నాణ్యత ప్రీస్కూల్ కార్యక్రమాలు ఆరోగ్యలక్ష్మి భోజనం అన్ని విషయాల పైన అంగన్వాడి టీచర్లకు అవగాహన కల్పించడం జరిగింది అదేవిధంగా పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. దాంతోపాటు పోషణ ప్రతిజ్ఞ మరియు ప్రీస్కూల్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అదేవిధంగా పోషణ మాసంలో భాగంగా అన్ని విధాల పోషకాహారాల గురించి అవగాహన కల్పించడం జరిగింది ప్రతి ఒక్కరూ గర్భిణీలు, బాలింతలు ,పిల్లలు, కిశోర బాలికలు సరైన పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని అదేవిధంగా నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీస్కూల్ ఆటపాటలతో అవకాశాలను కల్పిస్తూ నేర్చుకునే విధంగా ప్రీస్కూల్ కిట్ మెటీరియల్ ను అందించడంతోపాటు అంగన్వాడి టీచర్లు ప్రీస్కూల్ విద్యను ఏ విధంగా పిల్లలకు నేర్పించాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ ఎంపీడీవో మేడం, స్పెషల్ ఆఫీసర్ సార్, మద్నూర్ ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్స్, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొనడం జరిగింది...

# మత సామరస్యాన్ని చాటిన యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ సాబీర్



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలోని 4వ వార్డ్ గోల్ బంగ్లా బస్తీకి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ సాబీర్, గౌస్ ఏ ఆజాం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ ముక్తార్ ఖాద్రి ముస్లిం సోదరులు మత సామరస్యాన్ని చాటుకున్నారు. మంగళవారం గోల్ బంగ్లాబస్తి ప్రాంతంలో గల సిద్ధి వినాయక మండపంలో కొలువుదీరిన గణనాధుని అన్న ప్రాసాదానికై బియ్యం, సరుకులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి అభివృద్ధికై ఏ విఘ్నాలు లేకుండ ప్రజలందరూ కులమతలకు అతీతంగా కలిసి మెలసి ఉండాలని కోరారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com